# హోటల్ జోక్స్

"చక్రపొంగలి బాగా కుదిరిందండీ!"

ఆశ్చర్యంగా తినటం ఆపి, 'విజి' మొహంలోకి చూసేను. చిన్నగా నవ్వి "యూ .... సిల్లీ! తింటున్నప్పుడు 'జోక్' చెయ్యకు. 'హల్వా' చేసి నా చేత 'చక్రపొంగలి' అనిపించి ఫూల్ చేద్దామని చూస్తున్నావ్ గదూ? నో... నో.. ఆయామ్ నాట్ సో ఇన్నోసెంట్!" అన్నాను మళ్ళీ చెమ్చాకి పని కల్పిస్తూ.

'విజి' మొహం ఎఱ్ఱబారింది. "ఏడిపించండి....ఏడిపించండి. బాగా ఏడిపించండి. కట్టుకున్న భార్యని కాబట్టి ఏం చేసినా చెల్లుతుంది, ఏం చెప్పినా చెల్లుతుంది. మీ కెంతో యిష్టమని 'చక్రపొంగలి' చేస్తే దానికి 'హల్వా' అని పేరుపెట్టి నన్ను అవమాన పరుస్తారా? ఇదేమాట ఏ హోటల్లోనన్నా అంటే వెంటనే అలా అన్నందుకు బిల్లులో 'ఫైను' కింద యిరవై పైసలెక్కువ చేసేస్తారు."

"నీకు తెలియదేమో! హోటల్లో ఈ లేహ్యంలాంటి పదార్థం యిచ్చి, దీనికి 'చక్రపొంగలి' అని పేరెడితే వెంటనే ఆ సర్వరుగాడికి నాలుగు 'కిక్స్' యిచ్చేవాడిని. నా కిష్టమైన 'చక్రపొంగలి'కి అవమానం చేసినందుకుగాను!"

"అంతా మీ పాపం! మీ అంతే వాళ్ళేం తాళికట్టించుకున్న పెళ్ళాలేం కారు. వాళ్ళకి సంఘం ఉంది. ఆ సంఘం పెద్దలు విచారించి, చెయ్యి తాలిన తప్పిదానికి రెండురోజులు పస్తు దబ్బించ గలరు!" పెక పక్కెంగా అంది.

"నా చేతే?!"


"అవును తమరిచేతే!"

"అంత గుండె లెవరికున్నాయోయ్? ఇదిగో యీ చొక్కా కింద భీముడి గదలా ఉన్న కండవి చూసావా? ఇది కండరం కాదు. ఉక్కు గుదియ. ఇదిగో ... యీ పిడికిలి చూసావా? దీనికి 'క్లాసియస్ క్లే' ముష్టికున్నంత బలం వుంది, ఒక్క గుద్దు ఇచ్చేనంటే అవతలివాడు పచ్చడై పోతాడు! తెల్సిందా?"

"అవును. ఆ కండలు యింకా పటిష్టం కావాలంటే పస్తు ఉండటం చక్కని మార్గం"

"డామ్ యిస్పాస్ట్! కట్టుకున్న

కొటూరి రవీంద్ర త్రివిక్రమ్



మొగుడు పప్పు రుబ్బటం - వంట చెయ్యటం యివన్నీ వారపత్రికల్లోలాగా వాస్తవంలో జరగాలనుకోకు ?"

"ఇంతకూ మన పాయింటు 'చక్రపొంగలి' "

"కరెక్షన్ ! ఇటీజ్ 'హల్వా .' అంతే !"

"కామ కామ కాదు భక్ష్రపొంగలే "

"హల్వా"

"...పొంగలి .."

ఇద్దరూ బిగ్గరగా అరిచి అలిసిపోయాం. మా నినాదాలు ఎలా ఉన్నాయంటే "మీ ఓటు జోడెద్దుల గుర్తుకే "-"మీ ఓటు కంకి కొడవలికే :" అచ్చు ! అంతా ఎలక్షన్ల గోల మాదిరి గందరగోళం.

వెమ్మావళ్ళెంలో పారేసి వివాదగ్రస్తమైన ఆఉపాహారాన్ని సగంలోనే వదిలేసాను. లాభంలేదు. పెళ్ళాం

ముందు ఓడిపోవటకంటే ఎలక్షన్లో ఓడిపోవటం బాగు.

సీరియస్‌గా సిగరెట్టు వెలిగించుకుని ఘాటుగా ఓదమ్ము లాగేను. ప్రణయంలో కలహం! మామూలు కలహంకూడా కాదు-ప్రళయంలాంటి కలహం!!

ఇక మగవాడి ఆయుధాలన్నీ సిద్ధపరచుకున్నాను. 'హోమ్‌వార్' కి సంసిద్ధంగా ఎదుర్కోవటానికి. మొదటగా మౌనం! తర్వాత సహాయ నిరాకరణ. ఆటు తర్వాత నిరశన వ్రతం.

ఇలా వరసగా మూడు అంచెలుగా అమలు పర్చటానికి పథకం వేసుకున్నాను.

"ఏమిటి దాన్నిసగంలో వదిలేసారూ? ఆ కాస్త తినెయ్యండి ప్లేటు తీసుకెళ్తాను" అంది నావాలకం గమనిస్తూ.

పైకప్పుకేసి చూస్తున్నాను పొగ రింగులుగా వదుల్తూ. మొదటిఆయుధం ప్రయోగించేను. పెదవి కదిలిస్తే ఒట్టు!

ఒక్కనిముషం అలాచూసి తనలో ఏమనుకుందో విసురుగా ప్లేటు తీసి కెళ్ళిపోయింది. కాఫీకప్పులోపోసి తీసుకొచ్చి శబ్దమయ్యేలా పెట్టింది. నా కళ్ళు నిశ్చలంగా పైకే చూస్తున్నాయి.

గదంతా అలుముకున్న పొగతో నిశ్శబ్దం కలిసిపోయింది.

"మీరు తాగినాసరే. మానినాసరే - మీ ఎదుట బ్రతిమాలుతూ నే కూర్చోలేను. అవతల బోలెడు పనులున్నాయ్...." అంటూ విస విస వెళ్ళిపోయింది.

గోడలు విన్నాయి. మంచాలు. కుర్చీలు. గచ్చు. కప్పు అన్నీ విన్నాయి. నా చెవులు విన్పించుకోలేదు. ఆత్మారాముడు "ఏమిటోయ్ నీ బెట్టూ?" అంటూ గద్దించాడు చనువు కొద్దీ. దాన్ని పట్టించుకోలేదు!

• • •

మర్నాడు....

జీతాల దిన అశుభదినం!

కాటకంలో చిక్కుకున్న మానవుని మాంసం పీక్కుతినే రాబందులలా అప్పులవాళ్ళు కొంపముందు తిష్టవేసే రోజు!!

పాలవాడు, పెరుగువాడు, గాజులవాడు, పేపరువాడు వీళ్ళ దరి డబ్బులూ ఎంచి, "విజ్జి" చేతిలో ఉంచటం రివాజు. కానీ - ఈ మాటు కాస్త గుణపాఠం నేర్పాలి, చలపతి గాడు చేసినట్లు చెయ్యాలి.

"చలపతి" అంటే మా ఆఫీసులోనే పన్చేసే ఒక గుమాస్తా. అతని అప్పులన్నీ హైక్లాసుగా ఉటాయి. ఆఫీసుకో అరగంట ఆలస్యమైతే ఫర్వాలేదుగానీ. ఫ్రెండ్స్ పేకాట మరానికిమాత్రం మూడు నిముషాలు ముందే ఉటాడు. అందులో "ఢకం' (డబ్బు)తిరగనప్పుడు ప్రక్కనున్న సుబ్బారావ్ నడిగి ఓ పది

నోటుచ్చుకుంటాడు. ఆ సుబ్బారావు యిచ్చిన పదీ అయిపోతే, రాజు దగ్గరనుండి మరో పది! అదీ అయిపోతే రామారావు. ఆఖరున - ఆట చూట్టానికి వచ్చే "మూర్తి" దగ్గర! ఎవరి పదిరూపాయలకాయితమొ తనకి చెప్పక అదృష్టం కలిగిస్తుందని గాఢ విశ్వాసం అతగాడికి.

తర్వాత,ఆటసమయంలో బర్కిలీ, పనామా సిగరెట్లు అందించే కిళ్ళీకొట్టు కుర్రాడు పద్దులో కాతా! మధ్య మధ్య నిషా రావటానికి జరదాకిళ్ళీ అదనమలటం అయ్యింతర్వాక సోడా!

ఇలాంటి "హైక్లాసు" అప్పులన్నీ తీర్చింతర్వాత ఇల్లాలి చేతికి ఇంటి కర్చునిమిత్తం యివ్వడానికి ఒక్కోనెలలో ఏమీ మిగలదు. మిగిలితే పదో- పరకో అంతే!

పాపం - ఆ ఇల్లాలు మహాగుట్టు మనిషి,పతివ్రత. ఎన్నిఇబ్బందులున్నా సర్దుకుపోతుంది. అప్పులవాళ్ళు తనని తిడితే పడుతుంది కానీ, మొగుడ్ని అననీయదు. ఎవరన్నా అన్నారంటే "చూడుపరంధామయ్యా,ఆయనా చాలా అభిమానం గలమనిషి. చెయ్యి మెసలందే ఎవరుమాత్రం ఏంచేస్తారు చెప్పు. నీకు అప్పు తీర్చాలకదా అని నోట్లు ముద్రవేసెయ్యటం బావుంటుందా ? కాస్త ముందూ, వెనకా - అంతే !"

ఆ పరంధామయ్య కంగారుపడి "అమ్మమ్మ ...అంత పనొద్దండి. డబ్బుకి యిబ్బంది అయితే ఆలస్యంగా యివ్వండికానీ నోట్లు ముద్దరేసి నా చేతికిచ్చారంటే అన్యాయం అయిపోతా .అసలేపిల్లలుగలోడ్ని"అంటూ జారుకునేవాడు.

ఇంతటి మంచి ఇల్లాలే "చలపతి', గాడికి దొరక్కపోతే వాడి జాతకం ఏంత ఘోరంగా ఏడ్చేదో! అనిపిస్తుంది నాకు.

తేరగా ప్రతినెలా తెచ్చి చేతిలో పోస్తే శ్రీమతి గారికేపీ, తెలీటంలా. చూస్తాను. ఈ మాటు నయా పైసా యివ్వకుండా సహాయ నిరాకరణం చేస్తాను.

అప్పులువాళ్ళొచ్చే వేళ తెలుసు కాబట్టి మెల్లగా ఏ "రామ్మోహన లైబ్రరీ"లోనో గడపటానికి నిశ్చయించుకున్నాను. మూడురోజులదాకా బాగానే గడిచిపోయింది.

ఈ మధ్యలో మూడుమాట్లు హోటల్లో భోంచేసి ఇల్లాలి ఎదుట అన్నం అక్కర్లేదన్నట్లు ముసుగుదన్ని పడుకున్నాను, కాఫీ, ఫలహారాలు సగం, సగం ఆరగించటం! మౌన ముద్ర వదలకపోవటం!

ఇవన్నీ కలిసికట్టుగా శ్రీమతి మీద ఆశించిన దానికంటే అధికంగానే ప్రభావం చూపించేయి ఆ ఉదయం కళ్ళు తిరిగి పడేదాకా తెలీలేదు.

ఎంత కాఠిన్యం వహించినా అదంతా పై బూటకమేగా?! తక్షణం శైత్యోపచారాలుచేసి తర్వాత తెలివిలో

కొచ్చిన శ్రీమతి వదిలిన డైలాగులు విని తెల్లబోయాను

"తమాషాకని చక్రపొంగలికి బదులు కాస్త గట్టిగాచేసి లేహ్యంలా అయింతర్వాత మీకు వడ్డించి దాన్నే చక్రపొంగలి అన్పించాలని చేసిం దానికింత కోపగించుకోవాలా మీరు?" "సెన్స్ ఆఫ్ హ్యూమర్" బొత్తిగా లేదు మీకు!

"మీరు భోజనం తినటంలేదని నూ మానేశాను. అందుకే నీరసమనిపించి కాస్త కళ్ళు తూలింది. ఇంతకీ తప్పు నాదేలెండి. అది హల్వానే అని ఒప్పుకుంటాను. సరేనా?" పశ్చాత్తాపపడ్డాను. ఆడదాన్ని, అందునా భార్యని నన్ను క్షమించెయ్యి" అనే పదం చాతకాదీ మనిషికి! అందుకే "అయామ్ వెరీ సారీ" అన్నాను.

"నువ్వు చేసింది చక్రపొంగలేనని ఒప్పుకుంటున్నాను. ఈ మాటనుండీ బాగా చెయ్యి. ఎందుకు? ఈ రోజే చేసెయ్యి." అన్నా మళ్ళీ "విజ్జి" ఫక్కున నవ్వుతూ బెడ్ మీదనుండి లేచి కూర్చుని "ఓడి పోయారు" అంది.

"ఏమిటీ?" అన్నాను తెల్లబోతూ.

"మీరు నన్ను జయిద్దామనుకున్నారు మీ ప్లానంతా గ్రహించేను. అప్పలి వాళ్ళకి "హోమ్ ర్యాంక్" లోంచి యిచ్చేసారు. మీరు బయట భోంచేసి వచ్చినట్లు మీ ముఖ కవళికలతో ముందుగానే గ్రహించి శుభ్రంగా భోం చేసేదాన్ని! చివరికి చిన్న నాటకం ఆడి మీచేత దాన్ని "చక్రపొంగలి" అన్పించాను, ఇంకేం కావాలి?" అంది చిలిపిగా నవ్వుతూ.

"యూ....సిల్లీ....డోన్ట్ [illegible]" అన్నాను జోరుగా నవ్వేస్తూ.

...


.... ఇంపైన కథలు కావాలా

.... సొంపైన కార్టూన్లు కావాలా

.... సరికొత్త శీర్షికలు కావాలా

.... సరిగంచు వినోదం కావాలా

?

నెల నెలా వెలువడుతోంది

జ్యోతిలా "జ్యోతి"